RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 31 । జూలై । 2026

# జలమయమైన లోతట్టు ప్రాంతాలు

## అప్రమత్తమైన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర



కోరుట్ల:జూలై 30 (తెలంగాణ వాణి)

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కోరుట్ల పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలులతో జనజీవనం అతలాకుతలమై పలు వార్డుల్లో జలమయమవగా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల కమిషనర్ రాఘవేంద్ర ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలోని ఇండ్లలో నివసించకూడదని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా ప్రజాప్రతినిధులకు సమాచారాన్ని అందించాలని సూచించారు. అవసరమైతే తప్ప ఇండ్లనుంచి బయటకు వెళ్లకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కమిష నర్ రాఘవేంద్ర,10వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ హుమేరా కౌసర్ వాసిదు,21వ వార్డు కౌన్సిల ర్ షహనాజ్ సుల్తాన రిజ్వాన్,4వ వార్డు తెడ్డు శ్రీజ విజయ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్,నాయకులు రంగు సత్యనారాయణ,చిట్టి మిల్లి రంజిత్ కుమార్,ప్రశాంత్, తాళ్లపల్లి మనోజ్,కోరుట్ల మున్సిపల్ యంత్రాంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరుస వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట:జులై 30 (తెలంగాణ వాణి)



హుజురాబాద్ నియోజక వర్గంలో గత కొన్ని రోజులు గా కురుస్తున్న వర్షాల నేప థ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) పిలుపునిచ్చారు.భారీ వర్షాల కారణంగా చెరువు లు,వాగులు,కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటిం చాలని కోరారు. విద్యుత్ తీగలు తెగిపడి కనిపించినా లేదా విద్యుత్ స్తంభాల వద్ద ప్రమాదకర పరిస్థితులు ఉన్నా వాటికి దగ్గరగా వెళ్లకుండా వెంటనే సంబం ధిత అధికారులకు సమాచా రం ఇవ్వాలని తెలిపారు. చిన్నపిల్లలు ,వృద్ధులు, గర్భిణీలు మరియు అనారో గ్యంతో బాధపడుతున్న వారిపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఇళ్ల పరిస రాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం,తాగునీటిని మరిగించి వినియోగించడం, పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నా రు.అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులు,వైద్య సిబ్బంది మరియు విపత్తు నిర్వహణ శాఖ సూచనల ను తప్పనిసరిగా పాటిం చాలని కోరారు. ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణ అందరి బాధ్యత అని పేర్కొంటూ,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి పర స్పరం సహకరించుకోవా లని డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) విజ్ఞప్తి చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సింగరేణి సమీక్ష

## సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై పీఈటీలతో సమావేశం



కొత్తగూడెం సింగరేణి, జూలై 30 (తెలంగాణ వాణి)

ఆగస్టు 15న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల ఏర్పాట్లపై సింగరేణి కార్పొరేట్ అధికారులు గురువారం సమీక్ష నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికి డీజీఎం (పర్సనల్) కేసా నారాయణ రావు, బి. శివకేశవరావు అధ్యక్షత వహించారు. కొత్తగూడెం పరిధిలోని పాఠశాలలు, కళాశాలల పీఈటీలతో సమావేశమై సాంస్కృతిక కార్యక్రమాల రూపకల్పన, పాల్గొనే విద్యార్థుల సంఖ్య, ఏర్పాట్లపై చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీవైపీఎం కే. శివకుమార్, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, సీనియర్ పీఓ మండల శ్రీనివాస్, బీఎస్జీ కో–ఆర్డినేటర్ పి. సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి. వెంకటస్వామి, ఎల్. గోపాలకృష్ణయ్య, ఎం. కొమరయ్య, మెంగని అశోక్, కే.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు పప్పు సుబ్బారావు మృతి బాధాకరం: డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, జులై 30 (తెలంగాణ వాణి)



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో సంవత్సరాలు జరిగిన ఉద్య మంలో చురుకైన పాత్ర వహించిన ఉద్య మకారుడు పప్పు సుబ్బారావు అని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. ఉద్యమనేత పప్పు సుబ్బారావు అనారోగ్యంతో బుధ వారం మరణించారు. పాల్వంచ పట్టణ పరిధి లోని 7వ డివిజన్ వెంకటేశ్వర హిల్స్ కాలనీలోని ఆయన గృహంలోని భౌతిక కాయానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధనలో నిత్యం తన మిత్రులతో కలిసి కార్యకలాపాలు చేశారన్నారు. సుబ్బారావు ఆత్మకు శాంతి చేకూరాలనీ, కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కార్పొరేటర్ రావి రాంబాబు, బేతంశెట్టి వెంకట్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, జర్నలిస్టు లు తోట శ్రీను, అబ్బురామ్, ఇజ్జగాని రవిగౌడ్, బూసి శ్రీనివాస్ తదితరులు పాల్గన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో పట్టణ అభివృద్ధి




### - 28.78 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ జులై 30 (తెలంగాణ వాణి)



పాల్వంచ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ రెండవ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో రూ.11.61 లక్షలతో సీసీ రోడ్డు, ఐదవ డివిజన్ హమాలీ కాలనీలో రూ.10.96 లక్షలతో సీసీ రోడ్డు, రూ.6.21 లక్షలతో డ్రెయిన్ నిర్మాణ పనులకు గురువారం మేయర్ మూడు గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.రెండవ, ఐదవ డివిజన్ కార్పొరేటర్లు వేగినాటి భవిత, నూకల సరిత అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నామ న్నారు. ఎర్త్ యూనివర్సిటీ మంజూరు చేయించామని, కేంద్రీ య విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ స్కూల్, ఎర్త్ యూని వర్సిటీలో 50 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా మైదానం నిర్మి స్తామని తెలిపారు. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరి ష్కారంగా బైపాస్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ప్రజల సొమ్ముతో జరిగే అభివృద్ధి పనుల్లో నాసిరకం పనుల ను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, నాణ్యత ప్రమాణాలతో పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలు కూడా బాధ్యతతో దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కార్పొరేటర్లు అడిసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి విశ్వేశ్వరావు, గుర్రం వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి ఈసంశెట్టి పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు కనకాల అనంత రాములు, గౌతమి కృష్ణ, నిమ్మల రాంబాబు, సెన గారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు, నరహరి నాగేశ్వరరావు, కమటం సురేష్, రామారావు, ఆలపాటి ప్రసాద్, ఆలపాటి లీలావతి, ఆదిలక్ష్మి, వేములపల్లి శేఖర్, భూక్య విజయ్, లాల్ పాషా, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి : ఐఎన్‌టీయూసీ

### - రేపు జీఎం కార్యాలయాల ఎదుట ధర్నాకు పిలుపు






కొత్తగూడెం సింగరేణి, జూలై 30 (తెలంగాణ వాణి)

మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటా యించాలని డిమాండ్ చేస్తూ రేపు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు కొత్త గూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండి రజాక్ తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకుడు డాక్టర్ బి. సంజీవరెడ్డి ఆదేశాలు, సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నాను విజయవంతం చేయడా నికి ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్‌సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్, జీవీటీసీ, ఏఎస్ అండ్ పీసీ ఉద్యోగులను కలిసి ధర్నాకు హాజరుకావాలని కోరారు. మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించేలా యాజ మాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు లభిస్తేనే సంస్థ భవిష్యత్తు, ఉద్యోగ భద్రత, వారసత్వ ఉద్యోగాల పరిరక్షణ సాధ్యమవుతుందని, ప్రతి ఉద్యోగి దీనిని తమ సమస్యగా భావించి ఉద్యమంలో భాగస్వామి కావాలని ఎండి రజాక్ పిలుపునిచ్చారు.

# కొత్తగూడెం 3 ఇన్‌క్లైన్‌లో జీవీటీసీ కేంద్రం ఏర్పాటు

### ప్రారంభించిన డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు

### అప్రెంటిస్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల అందజేత

### 2025లో 7036 మందికి శిక్షణ : జీఎం షాలెం రాజు

కొత్తగూడెం సింగరేణి, జులై 30 (తెలంగాణ వాణి)



సింగరేణి సంస్థ ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి కోసం కొత్తగూడెం ఏరియా 3 ఇన్‌క్లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జీవీటీసీ శిక్షణా కేంద్రాన్ని సింగరేణి డైరెక్టర్ పీ అండ్ పీ కె. వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. అనంతరం అప్రెంటిస్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సింగరేణి అందించే అప్రెంటిస్ శిక్షణ యువతకు నైపుణ్యాలతో పాటు భవిష్యత్ ఉపాధికి పునాదిగా నిలు స్తోందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపు ణ్యాలు పెంపొందించుకున్న యువతకు ఉద్యోగావకాశాలు మరింత విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో వీటీసీ లో 2084 మంది సింగరేణి ఉద్యోగులు, 4952 మంది కాంట్రాక్ట్ కార్మికులు కలిపి మొత్తం 7036 మంది శిక్షణ పొందారని తెలిపారు. నాణ్య మైన శిక్షణతో పాటు విలువైన పని అనుభవాన్ని అందిం చడం ద్వారా సింగరేణి దేశానికి నైపుణ్యం కలిగిన వారిని అందిస్తోందన్నారు. 2025-2026లో నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ శంషాబాద్ ద్వారా కొంతమందికి ఉద్యోగాలు లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం డైరెక్టర్ జీవీటీసీ తరగతి గదులు, ఆధునిక శిక్షణా పరికరాలు, భద్రతా సదుపాయాలను పరిశీలించారు. ఆధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలపై నిరంతర శిక్షణ తో ఉద్యోగుల సామర్థ్యం, ఉత్పాదకత పెరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో జీఎం హెచ్‌ఆర్‌డి ఆర్. విజయ ప్రసాద్, వికేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, ఏఐటీ యూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎంలు బీభత్స, రామకృష్ణ, వీటీసీ మేనేజర్ లక్ష్మణ్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏరియా అధికారులు, అప్రెంటిస్ అభ్యర్థులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూజీసీ అటానమస్ హోదా

### 2026-27 నుంచి ఐదేళ్లపాటు అమలు

### విద్యా ప్రమాణాల పెంపునకు కీలక ముందడుగు

లక్ష్మీదేవిపల్లి, జూలై 30 (తెలంగాణ వాణి)



మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భారత ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నుంచి అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదా లభించింది. ఈ హోదా 202627 విద్యా సంవత్సరం నుంచి 203031 వర కు ఐదేళ్లపాటు అమల్లో ఉండనుంది.ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. పద్మ మాట్లాడుతూ, అధ్యా పకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యా ర్థులు, సీపీడీసీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉన్నత విద్యాశాఖ అధికారుల సహకారంతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు.ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డా. ఎం. పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ, అటానమస్ హోదాతో సమకాలీన అవ సరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలు రూపొందించే అవకాశం లభిస్తుందని, నైపుణ్యాధారిత కోర్సులు, పరి శోధన, ఉపాధి అవకాశాలకు అనుసంధానమైన విద్యను అందించేందుకు ఇది దోహదపడుతుందని చెప్పారు.ఈ గుర్తింపు కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# సోనూ సూద్ జన్మదినోత్సవం సందర్భంగా 500 మొక్కలు నాటిన అభిమానులు

### వేడుకల్లో పాల్గొన్న బీజేపీ చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం



చుంచుపల్లి, జూలై 30 (తెలంగాణ వాణి):

ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనూ సూద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోనూ సూద్ సేవా సమితి అధ్యక్షుడు ఎస్.కె. సత్తార్ ఆధ్వర్యంలో చుంచుపల్లి, సుజాతనగర్ మండలం సర్వారం, రైల్వే స్టేషన్ పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో 500 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్.కె. సత్తార్ మాట్లా డుతూ, సామాజిక సేవకు ప్రతీకగా నిలిచిన సోనూ సూద్ జన్మ దినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు. మొక్కలను నాటడమే కాకుం డా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకుంటామని, భవిష్య త్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, ప్రతిని ధులు సురేష్ కుమార్, జోసెఫ్ గురుమూర్తి, ఎం.ఎస్. శాస్త్రి, బాగం మోహన్ రావు, బిజెపి చుంచుపల్లి మండల అధ్యక్షుడు బల గం శ్రీధర్, రైల్వే స్టేషన్ మాస్టర్, రైల్వే సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీనియర్ న్యాయవాది ఎం.ఏ. రజాక్ మృతి

### - దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డా. నయీమ్ ఖురేషి నివాళులర్పించిన ప్రముఖులు



కొత్తగూడెం, జూలై 30 (తెలంగాణ వాణి):

కొత్తగూడెంలోని ప్రముఖ సీనియర్ న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ రజాక్ గురువారం స్వగృహంలో తీవ్ర అస్వస్థతకు గురై కన్నుమూశారు. ఆయన మృతి న్యాయవాద వర్గాలతో పాటు పలువురు ప్రముఖులను దిగ్భ్రాంతికి గురి చేసింది.రాష్ట్ర మైనారిటీ నాయకుడు డా. నయీమ్ ఖురేషి రజాక్ మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రజాక్ తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడని, పెద్దన్నలాంటి వ్యక్తి అని పేర్కొంటూ, గత రెండు దశాబ్దాలుగా తమకు సన్నిహిత అనుబంధం ఉందని, ఆయన మరణం వ్యక్తిగతంగా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం రజాక్ స్వగృహానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పలువురు న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, సామాజిక ప్రముఖులు కూడా రజాక్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్, ఆబిద్ హుస్సేన్, మస్తాన్, అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఎండి అమీర్ ఖాద్రి, ఉర్దూ ఘర్ కార్యదర్శి ఎండి షరీఫ్, బాబు జాని ఖాన్, ఎండి జమాల్ తదితరులు రజాక్ భౌతిక కాయానికి నివాళులర్పించారు

# కొత్తగూడెం ప్రధాన రహదారి దుస్థితిపై బీఆర్ఎస్ ఆందోళన



కొత్తగూడెం, జూలై 30 (తెలంగాణ వాణి)

గణేష్ టెంపుల్ నుంచి మేదరబస్తిగొల్లగూడెం ప్రగతినగర్ వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలు, బురదతో అధ్వాన్నంగా మారిందని 54వ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మాదాసు పద్మ ఆరోపించారు. వర్షాల కారణంగా రోడ్డు మరింత ప్రమాదకరంగా మారిందని, విద్యార్థులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ బీఆర్ఎస్ ఇంచార్జి ముద్దంగుల మహేష్, 30వ డివి జన్ బీఆర్ఎస్ ఇంచార్జి జున్నూరు రాజేష్, ఆవుల ప్రవీణ్, మీసా శ్రీశైలం, తూములూరు శీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.